క్లుప్తంగా

స్వయం ఉపాధి పథకాలకు 'దివ్యాంగుల' ఎంపిక

కోహెడ(హుస్నాబాద్): దివ్యాంగులకు ఆర్థిక పునరావాసం, స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఈ నెల 20న ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మధుసూదన్ తెలిపారు. ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం 11.30కు మండల పరిషత్ కార్యాలయానికి హాజరుకావాలని కోరారు. దివ్యాంగుల సదరం ధృవీకరణ పత్రం, ఆధార్, పుట్టిన తేదీ ఒరిజినల్ ధృవీకరణ పత్రం తీసుకురావాలని కోరారు.

దుబ్బాక పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

దుబ్బాకటౌన్: దుబ్బాక పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా గాజుల తిరుపతి ఎన్నికయ్యారు. పట్టణంలోని మార్కండేయ ఆలయంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గాజుల తిరుపతి, ఉపాధ్యక్షుడిగా ద్యావనపల్లి రవీందర్‌లు గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు శ్రీరాం రామకృష్ణప్రభు, హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస్, బడుగు నగేశ్, రాజేందర్, వరప్రసాద్ తదితరులు ఘనంగా సన్మానించారు.

ఎల్లమ్మ వార్షికోత్సవానికి విరాళం

దుబ్బాకరూరల్: భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవానికి రెడ్డి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రెడ్డి రూ.21,116లు విరాళం అందజేశారు. వెంకట్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంజాగౌడ్, బాలాగౌడ్, బాబులాల్‌గౌడ్, స్వామిగౌడ్, ఆశాగౌడ్, నారాగౌడ్, చంద్రగౌడ్, రామస్వామిగౌడ్, నర్సాగౌడ్, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

సింగరాయ జాతరకు ఆహ్వానం

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని కూరెల్ల గ్రామంలో ఈనెల 21న జరిగే ప్రతాపరుద్ర సింగరాయ జాతరకు రావాలని బుధవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను ఆయన నివాసంలో సర్పంచ్ గాజుల రమేశ్, మాజీ ఎంపీపీ శ్రీకాంత్ గ్రామస్తులతో కలసి సింగరాయ జాతరకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరంలా ఈ సంవత్సరం కూడా జాతరకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానన్నారు. అలాగే సింగరాయ జాతర ప్రాంతం కూరెల్ల గ్రామ పరిధిలోకి వస్తుందని గతంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పలుమార్లు వివిధ సర్వేలు పంచనామాలు, డిజిటల్ సర్వేలు నిర్వహించారని దీనిపై ఎలాంటి అనుమానాలు లేవన్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కుమారస్వామి, గాజుల వెంకటేశ్వర్లు, రవీందర్, నగేశ్ గ్రామస్తులు ఉన్నారు.

శంభు ఆలయంలో అదనపు కలెక్టర్ దంపతులు పూజలు



పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ దంపతులు

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దుద్దెడలో గల స్వయంభూ శంభు దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు బుధవారం మహాన్యాస పూర్వక ఏకరుద్ర, వారాభిషేకం, అన్నాభిషేకం, ఫలరస అభిషేకం అలంకరణ తదితర పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా బ్రాహ్మణులు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ గొల్లపల్లి రాంచంద్రమూర్తి, ఆలయ సేవా సమితీ సభ్యులు దంపతులను శాలువాతో సన్మానించి శేష వస్త్రాలను అందజేశారు. సికింద్రాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల రాజేశ్వర్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

రైతుబీమాతో భరోసా

జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతుబీమాతో రైతుల కుటుంబాల్లో భరోసా నింపుతుందని ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముగ్గురు రైతులు దుర్గయ్య, నర్సయ్య, పెంటమ్మ కుటుంబాలకు రైతు బీమా ప్రొసీడింగ్‌లను అందించారు. కార్యక్రమంలో ఏఓ వసంతరావు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సర్పంచ్ ఉమ

కొండపాక(గజ్వేల్): దాతృత్వ ఫలాలు కుటుంబానికి ఎల్లవేళలా ఆసరాగా నిలుస్తాయని సర్పంచ్ తూం ఉమ పేర్కొన్నారు. మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం భవన నిర్మాణానికి గడా నిధుల్లోంచి రూ.17.50 లక్షలు మంజూరవగా స్థల దాతలు అన్నదమ్ములు తూం బాల్‌రెడ్డి, భగవాన్‌రెడ్డిల సమక్షంలో బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌ఏఈ తిరుపతి రెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, స్వామీ, మహేందర్, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, సురేష్, బాల్‌నర్సు, భిక్షపతి, సాయిలు, మల్లయ్య, సత్తయ్య, బాలయ్య, మహేశ్, కనుకయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యం

- నేడు జిల్లా వ్యాప్తంగా 'కంటి వెలుగు' ప్రారంభం
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు


గజ్వేల్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి

గజ్వేల్: ప్రభుత్వం అంధత్వ రహిత తెలంగాణ చేయాలన్న లక్ష్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి ఒక్కరూ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి కోరారు. ఈనెల 19న కంటి వెలుగు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో గల చాకలి ఐలమ్మ భవనంలో ఏర్పాటు చేయనున్న శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ విద్యాధర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిబిరంలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు హాజరవుతారని చెప్పారు.

సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత కోరారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలో 1, 11వ వార్డుల్లో ప్రారంభయ్యే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభించనున్నట్లు చైర్‌పర్సన్ ఆకుల రజిత తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్ కొంకట నళినిదేవి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలందరూ పరీక్షలు చేయించుకోవాలి

దుబ్బాకటౌన్: ప్రజలు తప్పనిసరిగా కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో పర్యటించి ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బాల్‌నర్సవ్వ, వార్డుప్రజలు పాల్గొన్నారు.

దుబ్బాక: ఎలాంటి కంటి సమస్యలు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని జిల్లా ట్రైనీ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పున్నయ్య, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ మౌనికరాజిరెడ్డితో పాటు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): కంటి వెలుగును విజయవంతం చేయాలని ఎంపీడీఓ దమ్మని రాము సూచించారు. బెజ్జంకితో పాటు బేగంపేటలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించే కంటి వెలుగు పరీక్షా కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎంపీఓ విష్ణు, వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆకునూరులో కంటి వెలుగు సెంటర్‌ను సందర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి, ఆకునూరు సర్పంచ్ రేఖ, మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్, ఎంపీడీవో అన్వార్, ఎంపీవో అలీ, వైద్యులు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ సౌమ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు సెంటర్‌ను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

సిద్దిపేటజోన్: కంటి వెలుగు రెండో విడత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ఆయా వార్డుల్లో కంటి వెలుగు ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు మహేష్, సతీష్, యాదగిరి, కౌన్సిలర్లు దీప్తి, శ్రీదేవీ, చంద్రం, నజియా, తదితరులు పాల్గొన్నారు.

ములుగు(గజ్వేల్): రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19 నుంచి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ములుగు మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ క్కుకల నరేశ్‌గౌడ్ కోరారు. ములుగు మండలం వంటిమామిడిలో బుధవారం ఆయన మాట్లాడారు. ఆయనతో పాటు మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


సిద్దిపేటజోన్: ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి


దుబ్బాక: వివరాలు తెలుసుకుంటున్న ట్రైనీ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్


చేర్యాల(సిద్దిపేట): సెంటర్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్


మద్దూరులో కంటివెలుగు సెంటర్ పరిశీలిస్తున్న వైద్య బృందం, డిప్యూటీ డీఎంహెచ్ఓ సౌమ్య


దుబ్బాకలో అవగాహన కల్పిస్తున్న చైర్‌పర్సన్ వనిత


హుస్నాబాద్‌లో విజయవంతం చేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగేలా చూడండి


బీజేపీ రాష్ట్ర నాయకుడికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగేలా ప్రతీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరుతూ, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) నాయకుల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ నాయకుల ఇంటికి వెళ్లి వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పెర్క పరశురాములు మాట్లాడుతూ.. గతంలో ఎస్సీ రిజర్వేషన్లపై బీజేపీ అనుకూలంగా ప్రకటన చేసిందని, బీజేపీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీలో భాగంగా వెంటనే ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు సొప్పదండి విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేశ్‌లకు వినతిపత్రాలు అందించామన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ పార్టీ నాయకులు కొలిమి మల్లేశం, ముంద్రాతి కృష్ణ, ముక్కపల్లి రాజు, పవన్‌కల్యాణ్, మాదాస్ బాబు, దండు శ్రీనివాస్, పెర్క ప్రశాంత్, చెబర్తి మహేశ్, పైసా బాబు, ముక్కని శివ, ములుగు స్వామి, సాగర్, శ్రీనివాస్, గిరి, నగేష్, వెంకటేశ్, రాజు, వికాస్, ప్రకాశ్, కనకరాజు, కార్తీక్, వినయ్, రాజేశ్, కనకరాజు, ప్రభాకర్, చంద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సహకరించండి

దుబ్బాకటౌన్: ఎస్సీ వర్గీకరణ త్వరగా అయ్యేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరుతూ బుధవారం దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెల్యే రఘునందన్‌రావును కలిసి విజ్ఞప్తి చేశారు. చాలా ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న ఇంతవరకు అమలు జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో తమ న్యాయమైన డిమాండ్‌పై చర్చించి తొందరగా అమలు అయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు ముక్కపల్లి రాజు, ముంద్రాతి కృష్ణ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య విధులపై నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎలాంటి తీర్మానాలు లేకుండా పనులు చేస్తూ వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వడం లేదని వార్డుసభ్యుడు చెంచల ఎల్లయ్య ఎంపీడీఓకు బుధవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఏ అభివృద్ధి పనులు చేపట్టినా వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా అగౌరపరుస్తున్నారని ఆరోపించారు. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వరిలో సస్యరక్షణ పాటించాలి

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని సలాక్‌పూర్, గాగిల్లాపూర్ గ్రామంలో వరి పొలాలను బుధవారం వ్యవసాయ అధికారి రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి నాటు వేసిన పొలాల్లో కాండం తొలుచు పురుగు లేదా మోగి పురుగు విపరీతంగా ఆశిస్తుందన్నారు. ఈ పురుగులు నాటు వేసినప్పటి నుంచి పంట ఎదగకుండా చేస్తూ తీవ్ర నష్టం కలగజేస్తుందన్నారు. రైతులు తప్పకుండా క్లోరాంతరానిలిప్రోలు గుళికలు నాలుగు కిలోలు లేదా కోరాజిన్ 60 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు. తద్వారా ఈ కాండం తొలిచూపురుగు నుంచి మోగి పురుగు నుంచి వరిపంటను కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమం ఏఈఓ రాకేశ్, అఖిల్ తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

హుస్నాబాద్: తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీటీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. సినీరంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ ఎన్టీఆర్ తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి, కార్యదర్శి శంకర్, నాయకులు మల్లాగౌడ్, వెంకటేశ్, ఎండీ హుస్సేన్ పాల్గొన్నారు.

సమయానుకూలంగా బస్సులు నడపాలి

సిద్దిపేటకమాన్: విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు నడపాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు నడపాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ మేనేజర్ అంజమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమయానుకులంగా బస్సులు నడపకపోవడంతో విద్యార్థులు తరగతులకు హాజరుకాలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని కోరారు. కార్యక్రమంలో సాయి, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గజ్వేల్‌లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

గజ్వేల్‌రూరల్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను గురువారం గజ్వేల్ పట్టణంలోని డివిజన్ విద్యుత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు విద్యుత్ డీఈ భానుప్రకాశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19న గజ్వేల్ పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్‌పర్సన్ కల్లూరి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు జగదేవ్‌పూర్, మర్కూక్, ములుగు, వర్గల్, కొండపాక, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్ మండలాల పరిధిలోగల విద్యుత్ వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రం ద్వారా అందజేస్తే నిర్దేశిత సమయంలో పరిష్కరించవచ్చని సూచించారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని కూరెల్ల గ్రామంలో ఈ నెల 21 జరిగే సింగరాయ ప్రతాపరుద్ర జాతర ఏర్పాట్లను హుస్నాబాద్ సీఐ కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర పరిసరాలతో పాటు గుడి ఆవరణం, వాగు ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతర ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటీమన్నారు. ఆయనతో పాటు ఎస్ఐ నరేందర్‌రెడ్డి, సిబ్బంది రమేశ్, రాజు, రమేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఐక్యతకు నిదర్శనమే ఫంక్షన్‌హాల్ నిర్మాణం


ఫంక్షన్‌హాల్ వద్ద మాట్లాడుతున్న యాదగిరి

గజ్వేల్‌రూరల్: టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు వరకు కేసీఆర్ వెంటే ముదిరాజ్‌లు ఉన్నారని నాచారం దేవస్థాన పాలక మండలి మాజీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కేసీఆర్ వెంట ముదిరాజ్‌లు అండగా నిలబడి టీఆర్ఎస్ పార్టీ గెలుపొందడంలో క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ముదిరాజ్‌ల సమష్టి కృషిని గుర్తించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్‌ల కోసం రూ. 4కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ముదిరాజ్‌ల ఐక్యతకు నిదర్శనంగా చేపడుతున్న ఫంక్షన్‌హాల్ నిర్మాణం తుదిదశలో ఉందని, ఇందుకు సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీదే అధికారం

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు


కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని రాయపోల్ మండలం అనాజీపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకని మల్లయ్య, వార్డు మెంబర్లు యాదగిరి, పోచయ్య, వెంకటిలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. పార్టీలో చేరే వారికి సముచిత స్థానం కల్పించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బాలేష్‌గౌడ్, సుభాష్‌రెడ్డి, మచ్చ శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

'డబుల్' ఇళ్ల సమస్యలు పరిష్కరించాలి

కాలనీవాసుల ఆందోళన


నిర్వాహకులతో ఆందోళనకు దిగిన కాలనీవాసులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని కేసీఆర్ నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద సమస్యలు తిష్ట వేశాయని, నిర్వాహకులు వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు బుధవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. ఇళ్లు ప్రారంభించినప్పటి నుంచి నేటివరకు రెండు సంవత్సరాలుగా వాటర్ పైప్ లీకేజీ, డ్రైనేజీ లీకేజీలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇంట్లోకి కొత్తగా వచ్చిన రోజుల్లో ఇంట్లోని సమస్యలకు మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చినా, సమస్యలను పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇంట్లో నీటి లీకేజీలతో వస్తువులు పాడైపోతున్నాయని, ఒక రకమైన దుర్వాసన వెదజల్లుతుందని, దీంతో ఆరోగ్యం క్షీణిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నెలకు రూ.150 రూపాయల చొప్పున దాదాపు రెండు సంవత్సరాల కాలం మెయింటెనెన్స్ బిల్లు చెల్లిస్తేనే మేము తాగునీరు, విద్యుత్ సరఫరా చేస్తామని, లేని పక్షంలో సరఫరా నిలిపివేస్తామని బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని ఇళ్లలో నల్ల కనెక్షన్ కూడా కట్ చేశారని, దీంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కాలనీవాసులు తెలిపారు.

డిపో చౌరస్తా వెడల్పును ఉపసంహరించుకోవాలి


వినతిపత్రం ఇస్తున్న బాధితులు

హుస్నాబాద్: జాతీయ రహదారి విస్తరణలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో ఆర్అండ్‌బీ అధికారులు చేపడుతున్న అనాలోచిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ డిమాండ్ చేశాడు. పట్టణంలోని నాగులమ్మ గుడి రోడ్డులో ఇండ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాలతో కలిసి గడిపె మల్లేశ్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ డీఏఓ భిక్షపతికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ.. ఎలాంటి జనాల రద్దీలేని బస్‌డిపో చౌరస్తా వెడల్పును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాడు. అధికారుల తప్పుడు నిర్ణయాలతో బాధిత ఇళ్ల కుటుంబాలు ఇళ్లను కోల్పోవాల్సి వస్తుందని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాధితులు సూర్యం, వెల్దండి భాస్కర్, వెల్దండి రాంమోహన్, యాదమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

దుబ్బాక: తొమ్మిది దశాబ్దాలుగా ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తూ ప్రజలకు ఆర్టీసీ ఎనలేని సేవలు అందిస్తుందని దుబ్బాక బస్ డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కళాకారులు, ప్రచార రథంతో అవగాహన కల్పించారు. కళాకారులు పాటలో రూపంలో ఆర్టీసీ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ దివ్యాంగులకు, విద్యార్థులకు ఉచిత బస్సుపాస్‌లను అందిస్తుందని గుర్తు చేశారు. సురక్షిత, సుఖవంతంగా గమ్య స్థానాలను చేరుకోవాలంటే ప్రతీ ఒక్కరు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని కోరారు.

మున్సిపాలిటీలో వేగంగా అభివృద్ధి

దుబ్బాక మున్సిపల్ కమిషనర్ గణేశ్‌రెడ్డి


పన్నులు వసూలు చేస్తున్న కమిషనర్ గణేశ్‌రెడ్డి

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట 8వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులు, వార్డు ఆఫీస్ నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే ఇంటి పన్నుల వసూలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలు, వ్యాపారులు సక్రమంగా ఇంటి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలకృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎర్రవల్లిలో హరే రామ జపం


భజన సంకీర్తన చేస్తున్న భక్తులు

మర్కూక్(గజ్వేల్): మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో బుధవారం 12 గంటల పాటు హరే రామ హరే రామ.. హరే హరే కృష్ణ హరే కృష్ణ నామ జపాన్ని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాండుగౌడ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంచుకోవాలని కోరారు. అలాగే జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, సర్పంచ్ భాగ్యభిక్షపతి, ఎంపీటీసీ ధనలక్ష్మీకృష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజులు పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు.

జిల్లా గ్రంథాలయ డైరెక్టర్‌కు పరామర్శ

మిరుదొడ్డి(దుబ్బాక): అనారోగ్య సమస్యతో బాధపడుతున్న అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బోయ శ్రీనివాస్‌ను పలు దళిత సంఘాల నాయకులు బుధవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దుబ్బరాజం, శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి ర్యాకం శ్రీరాములు, నాయకులు ఉన్నారు.

ఖమ్మం తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

సిద్దిపేటజోన్: సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు బుధవారం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజిత వేణుగోపాల్‌రెడ్డి నేతత్వంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు తరలివెళ్లారు.

దుబ్బాక: ఖమ్మం సభకు తరలిన జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, నాయకులు రవీందర్‌గౌడ్, రాజిరెడ్డి, దయాకర్, శ్రీనివాస్, తదితరులున్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): ఖమ్మం బహిరంగ సభకు ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చాట్లపల్లి బాలమల్లేశంగౌడ్, మిరుదొడ్డి, అక్బర్‌పేట–భూంపల్లి మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, జీడిపల్లి రవి, వివిధ గ్రామాల నాయకులు తదితరులు వెళ్లారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): ఖమ్మంలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు చిన్నకోడూరు మండలంలో నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డిల ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వాహనాల్లో తరలివెళ్లారు.


ఖమ్మం సభకు వెళ్తున్న మహిళా నాయకులు


దుబ్బాక: సభకు తరలిన నాయకులు